బ్రిడ్జిపై కారు బీభత్సం - 5లో
» వ్యక్తికి గాయాలు.. సామర్లకోటలో ఘటన

గార్బేజ్ టు గోల్డ్



గ్రామంలో చెత్తను సేకరిస్తున్న పంచాయతీ పారిశుధ్య సిబ్బంది

» చెత్త నుంచి సంపద సృష్టిద్దాం
» ఎస్ఎల్ఆర్ఎం పైలట్ ప్రాజెక్టుగా పిఠాపురం
» తన నియోజకవర్గం నుంచే అమలుకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నిర్ణయం
» గ్రామాలు, పట్టణాల్లో రోజుకు రెండుసార్లు చెత్తసేకరణ
» ప్రజల్లో అవగాహన పెంచేందుకు కార్యాచరణ

పిఠాపురం, జూలై 12: గార్బేజ్ టూ గోల్డ్.. చెత్త నుంచి సంపద సృష్టితో ఘన, ద్రవ్య వ్యర్థాల నిర్వహణతోపాటు పారిశుధ్యం మెరుగుకు ఉద్దేశించిన ఎస్ఎల్ఆర్ఎం(సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్) ప్రాజెక్టు అమలుకు పిఠాపురం నియోజకవర్గంనుంచే శ్రీకారం చుట్టాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నిర్ణయించారు. ఇందుకోసం రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా పిఠాపురాన్ని ఎంపిక చేసి ఇక్కడ విజయవంతంగా అమలు చేసిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలుకు చర్యలు తీసుకోనున్నారు. ప్రజల్లో అవగాహన పెంచడం, రోజుకు రెండుసార్లు చెత్త సేకరణ, ఆసక్తిగలవారిని, ఎన్ఆర్ఐలను ఇందులో భాగస్వాములు చేయడం తదితర అంశాలపై కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

స్థానిక సంస్థల బలోపేతం దిశగా..

ఘన, ద్రవ్య వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించే చెత్తతో సంపద సృష్టి ద్వారా స్థానిక సంస్థలను బలోపేతం చేయాలన్న సంకల్పం దిశగా తొలి అడుగులు పడుతున్నాయి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈ విషయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్యం మెరుగు, నిర్వహణ నూరుశాతం చేపట్టడంతోపాటు ప్రజలు వివిధ పదార్థాలు వినియోగించగా వచ్చిన ఘన, ద్రవ్య వ్యర్థాలను సమర్థంగా వినియోగించుకుని వాటి ద్వారా సంపద సృష్టించి గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూర్చేలా కార్యాచరణ సిద్ధం చేస్తునారు. దీన్ని గార్బేజ్ టూ గోల్డ్‌గా వ్యవహరించనున్నారు.

ఇప్పటికే పరిశీలన

పిఠాపురం, గొల్లప్రోలు పట్టణాలతోపాటు పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం పట్టణాల్లో శాస్త్రీయ పద్ధతుల్లో ఘన, ద్రవ్య వ్యర్థాల నిర్వహణపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎస్ఎల్ఆర్ఎం ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాసన్ నాలుగురోజులపాటు పరిశీలన జరిపారు. ప్రస్తుతం ఇక్కడ అమలవుతున్న పద్ధతులు, పారిశుధ్య నిర్వహణ ఎలా ఉంది, ఏయే చర్యలు చేపట్టాలి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులు, ప్రాజెక్టు అమలుకు ఇంకా ఏయే సదుపాయాలు కల్పించాలి తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరించారు. అదే సమయాల్లో గ్రామాల్లోనే సర్వే నిర్వహించారు. రోజువారీ గ్రామాలు, పట్టణాల్లో ఉత్పత్తి అవుతున్న చెత్త, దీని వినియోగం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. వీటన్నింటినీ క్రోడీకరిస్తూ నివేదిక తయారు చేశారు.



సాలిడ్ అండ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్‌పై పంచాయతీరాజ్ కమిషనరు కార్యాలయంలో నిర్వహించిన ఫొటో ప్రదర్శను తిలకిస్తున్న పవన్‌కల్యాణ్

వ్యర్థాల నిర్వహణపై ప్రదర్శన

ఘన, ద్రవ్య పదార్థాల నిర్వహణకు అనుసరించాల్సిన విదానాలు, వాటినుంచి ఎటువంటి ఉత్పత్తులు సాధించవచ్చు అనే అంశాలపై పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సమక్షంలో ఎస్ఎల్ఆర్ఎం ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాసన్ ఆధ్వర్యంలో ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడి కక్కడ వేయడంతో ఉత్పన్నమవుతున్న పారిశుధ్య సమస్య, తాగు, సాగునీటి జలాలు కలుషితం కావడం తదితర అంశాలపై దృష్టి పెట్టారు. ప్లాస్టిక్ కవర్లను ఆహారంగా భావించి తినడంవల్ల పశువులు, గోవులు ప్రాణాలు కోల్పోతున్న అంశం ఈ ప్రదర్శనలో చర్చకు వచ్చింది. చెత్తను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా సంపద సృష్టించవచ్చుననే అంశాన్ని విస్తృతంగా ప్రచారంలోకి తీసుకురావాలని నిర్ణయించారు.

రోజుకు రెండుసార్లు చెత్తసేకరణ

ఎస్ఎల్ఆర్ఎం ప్రాజెక్టు విజయవంతంగా అమలు కావాలంటే రోజుకు రెండుసార్లు చెత్తసేకరణ చేపట్టాల్సి ఉంటుంది. ఇందుకుగాను పిఠాపురం నియోజకవర్గంలోని 52 గ్రామాలు, పిఠాపురం, గొల్లప్రోలు పట్టణాల్లో అదనంగా పారిశుధ్య సిబ్బందిని తీసుకోవాల్సి ఉంటుంది. దీనిపైనే పవన్‌కల్యాణ్ దృష్టిసారించారు. ముందుగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మాస్టర్ ట్రైనర్స్ నియమించాలని నిర్ణయించారు. 250 గృహాలు, ఒక సమూహంగానే కాకుండా ఒక కుటుంబం కూడా చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. చెత్తనుంచి వచ్చే సంపదను ఇందులో భాగస్వామ్యులైన కార్మికులకు, పంచాయతీలకు కేటాయిస్తామని చెప్పారు.

పిఠాపురం నుంచే శ్రీకారం

ఘన, ద్రవ్య పదార్థాల నిర్వహణ, చెత్త నుంచి సంపద సృష్టించే ఎస్ఎల్ఆర్ఎం ప్రాజెక్టు అమలుకు పిఠాపురం నుంచి శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. ముందుగా జనసేన పార్టీ కార్యాలయం, తన క్యాంపు ఆఫీసు, తన నియోజకవర్గం పిఠాపురం నుంచే దీన్ని అమలు చేస్తామని, ఇక్కడ అమలు చేసి దీనిలో వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఎలా ముందుకు వెళ్లాలో ప్రణాళికలు తయారు చేస్తామని పవన్‌కల్యాణ్ తెలిపారు. ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేస్తామని, ముందుకు వచ్చే ఔత్సాహికులు, ఎన్ఆర్ఐల సహకారం తీసుకుంటామని చెప్పారు.

ఆర్థికంగా బలోపేతమే లక్ష్యం

స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో చేపట్టనున్న ఎస్ఎల్ఆర్ఎం ప్రాజెక్టు ద్వారా గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాలకు అదనపు ఆదాయం లభించనుంది. ఇందుకు సంబంధించిన విధివిధానాలు రూపొందించి అమలు చేసే బాధ్యతను ఎస్ఎల్ఆర్ఎం ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసన్‌కు అప్పగించారు. దీన్ని పిఠాపురం నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్న నేపథ్యంలో ప్లాస్టిక్ వినియోగాన్ని నూరుశాతం తగ్గించాలని, ప్లాస్టిక్ రహిత గ్రామాలు, పట్టణాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. గ్రామాలు, పట్టణాలు వారీగా చేపట్టాల్సి కార్యాచరణను తయారు చేసేందుకు అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. తన నియోజకవర్గం నుంచే అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న పవన్‌కల్యాణ్ ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దీంతో గ్రామాలు, పట్టణాల్లో త్వరలోనే కార్యక్రమాలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి.

బియ్యం అక్రమ మార్గంలో వెళ్లకుండా

పటిష్టమైన నిఘా



» 15రోజుల్లో 119 రైస్‌మిల్లులు, 76 గొడౌన్లలో తనిఖీలు
» మొత్తం రూ.154కోట్ల విలువైన 51,427 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్
» పీడీఎస్ బియ్యం పోర్టునుంచి విదేశాలకు వెళ్లకుండా చెక్‌పోస్టులు
» కలెక్టర్ షాన్‌మోహన్

కలెక్టరేట్(కాకినాడ), జూలై 12: ప్రజాపంపిణీ ద్వారా పంపిణీ చేస్తున్న పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్ ద్వారా అక్రమ మార్గాలకు తరలిపోకుండా నిరోధించేందుకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామని కలెక్టర్ షాన్‌మోహన్ వెల్లడించారు. కాకినాడ కలెక్టరేట్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15రోజుల్లో జిల్లావ్యాప్తంగా 119 రైస్‌మిల్లులు, 76 పెద్దగొడౌన్లను జిల్లా జాయింట్ కలెక్టర్, పౌరసరఫరాలశాఖ అధికారుల ఆధ్వర్యంలో తనిఖీలు చేశామన్నారు. మొత్తం రూ.154కోట్ల విలువైన 51,427 మెట్రిక్ టన్నులు బియ్యాన్ని సీజ్ చేశామన్నారు. దీనిలో 12,184 మెట్రిక్ టన్నుల బియ్యం ల్యాబ్ పరీక్షల్లో పీడీఎస్ రీసైకిల్డ్ బియ్యంగా నిర్ధారణ అయ్యిందన్నారు. మరో 11వేల మెట్రిక్ టన్నుల బియ్యానికి సంబంధించి పరీక్షా నివేదికలు రావాల్సి ఉందన్నారు. ప్రజాపంపిణీ బియ్యం పౌష్టికత పెంచేందుకు కలుపుతున్న కెర్నెల్స్‌వల్ల రీసైక్లింగ్ బియ్యాన్ని సులువుగా గుర్తించవచ్చునన్నారు. నిర్ధారణ అయిన అక్రమ బియ్యం నిల్వలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేశామన్నారు. గొలుసుకట్టు వ్యవస్థలో బియ్యం కొనుగోలుదారులనుంచి ఎగుమతిదారుల వరకు ఉన్న పాత్రధారులందరినీ గుర్తించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. బియ్యం రీసైక్లింగ్ గుర్తించిన వెంటనే కాకుండా తర్వాత కూడా అనుమానిత నిల్వలపై రాండమ్‌గా ఆకస్మిక దాడులు చేస్తున్నామన్నారు.

పీడీఎస్ బియ్యం యాంకరేజ్ పోర్టు ద్వారానే ఎగుమతి

రీసైక్లింగ్ అయ్యిన పీడీఎస్ బియ్యాన్ని కాకినాడలో యాంకరేజ్ పోర్టు ద్వారానే విదేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు విచారణలో గుర్తించామని కలెక్టర్ షాన్‌మోహన్ వెల్లడించారు. దీనివల్ల యాంకరేజ్ పోర్టులో చెక్‌పోస్టు ఏర్పాటు చేసి పోర్టు అధికారులతోపాటు పోలీసు, కస్టమ్స్, ఇతర అధికారుల సాయంతో నిరంతరం తనిఖీలు చేసి బియ్యం తరలింపును అడ్డుకుంటామన్నారు. ఈ అక్రమ దందాను అడ్డుకోవడానికి పోర్టు, కస్టమ్స్‌తోపాటు మరో 8 డిపార్ట్‌మెంట్‌ల సహకారంతో ప్రత్యేక తనిఖీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇకనుంచి కాకినాడ పోర్టునుంచి పీడీఎస్ బియ్యం విదేశాలకు తరలిపోకుండా కట్టుదిట్టమైన వ్యవస్థను నెలకొల్పుతున్నామన్నారు. పీడీఎస్ బియ్యాన్ని గుర్తించేలా తనిఖీ అధికారులకు శిక్షణ ఇస్తామన్నారు.

ధరల నియంత్రణకు చర్యలు: జేసీ

సమావేశంలో జేసీ రామ్‌సుందర్‌రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల నియంత్రణకు చేపట్టిన చర్యల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా కాకినాడ, పిఠాపురం, గొల్లప్రోలు, కత్తిపూడి, తునిల్లో 13 ప్రత్యేక కౌంటర్ల ద్వారా కందిపప్పు, స్టీమ్డ్ రైస్ విక్రయిస్తున్నామన్నారు. కిలో కందిపప్పు రూ.160, రైస్ రూ.48నుంచి రూ.49లకు విక్రయిస్తున్నామన్నారు. పెరుగుతున్న కూరగాయల ధరల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో డీఎస్‌వో ఎంవీ ప్రసాద్, సివిల్ సప్లయ్స్ డీఎం బాలసరస్వతి, సమాచారశాఖ డీడీ నాగార్జున పాల్గొన్నారు.

సీజ్ అయిన బియ్యంలో 24,936 మెట్రిక్ టన్నులు పీడీఎస్‌గా నిర్ధారణ

కాకినాడ జిల్లాలో 15రోజులనుంచి జరుగుతున్న దాడుల్లో 51,427 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేసినట్లు కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. కాకినాడ కలెక్టరేట్‌లో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దీని విలువ రూ.154కోట్ల47లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. దీనిలో 24,936 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పీడీఎస్ బియ్యంగా గుర్తించామన్నారు. మిగిలిన 26,491 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ల్యాబ్‌లో పరీక్షిస్తున్నారన్నారు. వీటి ఫలితాలు వచ్చిన తర్వాత ప్రకటిస్తామన్నారు. దీనిలో పాత్రధారులైన 13 గొడౌన్ల యాజమాన్యంపై 6ఏ కేసులు నమోదు చేశామన్నారు. దీనిలో కాన్‌క్వేర్ గొడౌన్స్‌లో 9246 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేశామన్నారు. ఎస్ఆర్ జ్యోతి వేర్‌హౌసింగ్‌లో 9280 మెట్రిక్ టన్నుల బియ్యం, సత్యం బాలాజీ రైస్ ఇండస్ట్రీస్‌లో 7784 మెట్రిక్‌టన్నులు, లావణ్య ఇంటర్నేషనల్ 4531 మెట్రిక్‌టన్నుల బియ్యం సీజ్ చేశామన్నారు. అశోకా ఇంటర్నేషనల్‌లో 3866 మెట్రిక్ టన్నుల బియ్యం, శాంతిలాల్‌లో 3770 మెట్రిక్ టన్నులు, హెచ్‌గొడౌన్స్‌లో 3286 మెట్రిక్‌టన్నుల బియ్యం, అయ్యప్ప ఎక్స్‌పోర్ట్స్ ఇండస్ట్రీస్ 1699, శ్రీశ్రీనివాసాట్రేడింగ్‌కోలో 1406మెట్రిక్‌టన్నుల బియ్యం సీజ్ చేశామన్నారు. సాయితేజా షిప్పింగ్ సర్వీసెస్‌లో 1437 మెట్రిక్ టన్నులు, శ్రీ విశ్వప్రియ ఎక్స్‌పోర్ట్స్‌లో 1257 మెట్రిక్ టన్నులు, సరళ ఫుడ్స్‌లో 3723 మెట్రిక్‌టన్నులు, సార్‌టెక్స్ ఇండియాలో 136 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేశామన్నారు. మొత్తంగా 51,427 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేయగా దీనిలో 24,936 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పీడీఎస్ బియ్యంగా నిర్ధారించామన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నుంచి రక్షణకు పోష్ యాక్ట్

» ప్రైవేటు కార్యాలయాల్లోను అమలు
» జిల్లా రెవెన్యూ అధికారి తిప్పేనాయక్

కలెక్టరేట్(కాకినాడ), జూలై 12: ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలకు లైంగిక వేధింపుల నుంచి రక్షణకు పోష్ యాక్ట్ ఉందని జిల్లా రెవెన్యూ అధికారి తిప్పేనాయక్ పేర్కొన్నారు. కాకినాడ కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ వారి ఆధ్వర్యంలో లైంగిక వేధింపులు పోష్‌యాక్ట్‌పై మహిళలకు అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులే కాకుండా కాంట్రాక్ట్ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, ప్రైవేటు కార్యాలయాల్లోను మహిళా ఉద్యోగులకు ఈయాక్ట్ ద్వారా రక్షణ కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీరమణి, డీఐఓ డాక్టర్ రత్నకుమార్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ బుల్లి రాణి, రామచంద్రరావు పాల్గొన్నారు.

15న 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ'

కలెక్టరేట్(కాకినాడ), జూలై 12: ఈనెల 15న మండల స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పెద్దాపురంలో మట్టే ఆదినారాయణ నాగమణి ఆర్యవైశ్య సేవా సంఘం కల్యాణ మండపంలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన వెలువరించారు. ఆరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రామ్‌సుందర్‌రెడ్డి పాల్గొంటారన్నారు. జిల్లా స్థాయిలో కాకినాడ కలెక్టరేట్‌లో ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సోమవారం ఉదయం 10 గంటల నుంచి జరుగుతుందన్నారు.

రబీ బియ్యాన్ని త్వరితగతిన అందించాలి

» మిల్లర్లకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలు

కలెక్టరేట్(కాకినాడ), జూలై 12: రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లింగ్ చేసి ఆ బియ్యాన్ని అందించాలని జేసీ రామ్‌సుందర్‌రెడ్డి ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్‌లో శుక్రవారం ఆయన రైస్‌మిల్లర్లు, సివిల్ సప్లయ్ అధికారులు, ఎఫ్‌సీఐ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31వతేదీలోపు సీఎంఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్)ను మిల్లర్లు అందజేసి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉండాలని కోరారు. బియ్యం డెలివరీలో సమస్యలను మిల్లర్లు ప్రస్తావించగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాలశాఖ మేనేజర్ బాల సరస్వతి, డీఎస్ఓ ప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జాయింట్ కలెక్టర్ రామ్‌సుందర్‌రెడ్డి

మధ్యాహ్న భోజనం పథకంలో..

అవకతవకలు ఎన్నో..

» విచారణలు, నివేదికలు షరా మామూలే
» పైస్థాయిలోనే ముడుపుల మాయాజాలం
» నవర పాఠశాల కూడా అదేతీరు

సామర్లకోట, జూలై 12: ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపవుట్స్‌ను నిరోధించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలులో లక్షలాది రూపాయల మేర స్వాహా అవుతున్నా పైస్థాయి నుంచి కిందిస్థాయి వరకూ అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు అనేకం ఉన్నాయి. పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారీ, వడ్డింపుల ప్రక్రియ కొనసాగుతుండగా మరికొన్ని పాఠశాలల్లో బెండపూడివద్ద ఉన్న ప్రైవేట్ ఇంప్లిమెంట్ ఏజెన్సీ ద్వారా ప్రత్యేక వ్యాన్‌ల్లో సరఫరా చేస్తున్న ఆహారం పూర్తిగా నాణ్యతాలోపాలు ఉన్నప్పటికీ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులనుంచి విద్యాశాఖలోని కొందరి అధికారుల అభయహస్తం ఉండడంతో ఇంప్లిమెంట్ ఏజెన్సీ పెట్టిందే తినాలన్నట్లుగా మారిందన్న ఆరోపణలు పలు పాఠశాలల నుంచి వినవస్తున్నాయి.

సామర్లకోట మండలం నవర జడ్పీ ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం అధ్వానంగా ఉందన్న ఆరోపణలపై ఆంధ్రజ్యోతిలో శుక్రవారం కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. కొన్నిరోజులుగా పాఠశాలలో మధ్యాహ్నభోజనంపై ఫిర్యాదులు రావడంతో జిల్లా విద్యాశాఖలోని ఏడీ నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడంతో విద్యార్థులు మధ్యాహ్న భోజనంలో బాధలు అధికారికి వివరించారు. అధ్వాన్న భోజనం అమలు తీరుపై ఇటీవలకాలంలో నిత్యం పర్యవేక్షిస్తున్న ఎంఈవోలు సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయులపైనా, ఇంప్లిమెంట్ ఏజెన్సీపైనా ఎందుకు చర్యలు తీసుకోలేదన్న అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి.

గతంలో సైతం..


గతంలో ఆరునెలల క్రితం ఇదే రీతిలో గొల్లప్రోలు మండలంలో విద్యార్థులనుంచి మధ్యాహ్న భోజన పథకంపై ఫిర్యాదులు అందాయి. అప్పటి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు త్రీమెన్ కమిటీని నియమించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. అక్రమాలు వాస్తవమేనని నివేదికలు స్పష్టం చేసినా సదరు జిల్లాలోని కొందరు విద్యాశాఖాధికారుల అండదండలు ఉండడంతో సదరు అక్రమాలకు పాల్పడిన ఇంప్లిమెంట్ ఏజెన్సీపై చర్యలు తీసుకోకుండా విచారణ నివేదికలు బుట్టదాఖలు చేశారన్న ప్రచారం అప్పట్లో గుప్పుమంది. ఈ ఇంప్లిమెంట్ ఏజెన్సీ ప్రభుత్వంనుంచి పొందిన బిల్లులకు, ఆయా పాఠశాలలనుంచి అందే బిల్లులకు ఎక్కడా పొంతన ఉండదని ఆ శాఖలోని పలువురు పేర్కొంటున్నారు. బిల్లులకు సంబంధించి ఎడిట్ ఆప్షన్ జిల్లా విద్యాశాఖలోనే ఉందని ప్రధానోపాధ్యాయులందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. ఈ ఇంప్లిమెంట్ ఏజెన్సీ తన పరిధిలోకి రాని మండలాలకు చెందిన పాఠశాలలకు సైతం మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తుండడం వెనుక కొందరి అధికారుల హస్తం ఉందని తెలుస్తోంది. పరిధిలో లేని పాఠశాలలకు భోజనాలు సరఫరా చేస్తున్నా బిల్లులు యథాతథంగానే మంజూరు చేస్తుండడం గమనార్హం. కొన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇంప్లిమెంట్ ఏజెన్సీదారులు కుమ్మక్కై ప్రతిరోజూ 90 శాతం మీల్స్ టేకెన్ రిపోర్టులు పంపుతున్నా వాటిని పర్యవేక్షించే సీఆర్పీ నుంచి ఎంఈవో స్థాయి అధికారి వరకూ ఎవరూ నోరుమెదపలేరన్నది నగ్నసత్యం. ఏ పాఠశాలలోను హాజరైన విద్యార్థుల సంఖ్యకూ, భోజనం స్వీకరించేవారి సంఖ్యకూ మధ్య 40 నుంచి 50శాతం వ్యత్యాసముంటుంది.అయినా 90శాతం భోజనం స్వీకరించినట్లు రిపోర్టులు తయారవుతున్నాయి. కొందరి ప్రధానోపాధ్యాయుల ఇళ్లవద్ద ఏమైనా కార్యక్రమాలు ఉంటే ప్రత్యేక ఆహారాన్ని ఇంప్లిమెంట్ ఏజెన్సీదారులు సరఫరా చేస్తుండడంతో ఏజెన్సీకి అనుకూలంగా కొందరు ప్రధానోపాధ్యాయులు సహకరిస్తారన్న ఆరోపణలున్నాయి. కూటమి ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు తీరుపై ప్రత్యేక దృష్టిసారిస్తే పాఠశాలల చిన్నారులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందగలదని పలువురు తల్లిదండ్రులు ఆశిస్తున్నారు.

పెరుగుతున్న గోదావరి వరద - 5లో
» 74 వేల క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల

18న ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు - 5లో

ఫోర్‌బై కెనాల్ వద్ద నీటిలో దిగిన యువకుడి గల్లంతు - 5లో

ఇళ్లస్థలాల పేరుతో మొండిచేయి



మల్లేపల్లిలో పోలవరం గట్లపై ఇళ్లస్థలాలకోసం చదును చేసిన ప్రాంతం

» వైసీపీ హయాంలో లబ్ధిదారులకు అన్యాయం
» కూటమి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ఆశలు

గండేపల్లి, జూలై 12: గతంలో వైసీపీ అధికారంలోకి వస్తే ప్రతిఒక్కరికీ సొంతింటి కల నెరవేరుస్తామని మాయమాటలు చెప్పి పూర్తిస్థాయిలో ఎవరికీ కూడా ఇళ్ల స్థలాలు ఇచ్చిన దాఖలాలు కనిపించలేదు. గండేపల్లి మండలంలో పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో గండేపల్లి, మల్లేపల్లి, ఉప్పలపాడుల్లో పోలవరం గట్ల చదును పేరుతో మట్టిని బయటకు తరలించేశారు. చదును చేసేందుకు కోటి రూపాయిలు సొమ్ములు చేసుకున్నారే తప్ప నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా కల్లబొల్లి కబుర్లు చెప్పారు. ఇప్పుడు ఆ స్థలాలన్నీ నిరుపయోగంగా మారాయి. అడవులను తలపిస్తున్నాయి. పేదలు ఆఇళ్ల స్థలాలను చూసి వైసీపీ పాలనపై మండిపడుతున్నారు. గండేపల్లి మండలంలో 2300 మందికి పైగా ఇళ్లస్థలాలు రాగా పోలవరం గట్లపైనే 1200 మందికి పైగా ఇళ్లస్థలాలు ఇవ్వగా అవి ఉపయోగం లేకుండా పోయింది. ప్ర భుత్వ సొమ్ము వృథాగా పోయినా పేదలకు దక్కలేదు. మధ్యలో ఉన్న అధికారులు, నాయకులు జేబులు దండిగా నిండాయన్న ఆరోపణలున్నాయి. ఆ స్థలాలన్నీ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. వైసీపీ ప్రభుత్వంలో మోసపోయిన ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఇళ్లస్థలాల విషయమై తమ కల నెరవేరుస్తారని ఆశలు పెట్టుకున్నారు.

ఒక్క పులస.. రూ.24 వేలు

కోనసీమలో తొలిసారిగా చిక్కిన చేప





మలికిపురం, జూలై 12: గోదావరి రంగు మారింది.. పులస వచ్చి పడింది.. మత్స్యకారులకు ఆనందం వేసింది.. ఎందుకంటే పులసకు అంతా ఇంతా డిమాండ్ కాదండోయ్.. చిక్కిందా అదృష్టం వలలో పడినట్టే మరి.. ఎందుకంటే దాని రుచే వేరు.. దాని ధరే వేరు.. సాధారణంగా చేప ధర ఎంత ఉంటుంది.. ఏదైనా వెయ్యి నుంచి రూ.500 మధ్యన ఉంటుంది. అయితే పులస ధర మాత్రం వేలల్లో ఉంటుంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం రామరాజులంకలో మత్స్యకారుల వలకు శుక్రవారం పులస ధర తెలుసుకుంటే అయ్యబాబోయ్ అనక మానరు. ఏకంగా 2 కిలోల పులస రూ.24 వేలకు విక్రయించారు. గత వారం రోజులుగా గోదావరికి ఎర్రనీరు రావడం ఆరంభమైంది.. సముద్రం నుంచి విలస గోదావరికి ఎదురు ఈదుకుంటూ వచ్చి ఈ నీటిలో పులసగా మారుతుంది. మత్స్యకారులు పులస కోసం ప్రత్యేకంగా వలలు సిద్ధం చేసి గోదావరిలో వేస్తారు. ఇలాగే శుక్రవారం బర్రే శ్రీను అనే మత్స్యకారుడి వలలో పులస చిక్కింది.ఈ మేరకు సమాచారం ఇవ్వడంతో రెండు కిలోల బరువు ఉన్న ఈ పులసను సఖినేటిపల్లి మండలం అప్పనరామునిలంకకు చెందిన మాజీసర్పంచ్ బర్రేశ్రీను రూ.24వేలకు కొనుగోలుచేశాడు.

ఎక్కడైనా 'పట్టు' పడతాం..





తేనె పట్టు చెట్లకే పట్టాలని లేదు కదా. అక్కడక్కడా ఇళ్ల వద్దా పట్టు పట్టడాన్ని చూస్తుంటాం. కానీ కాకినాడ స్మార్ట్ సిటీ ఆవరణలో వాటర్ ట్యాంక్‌పై ఎక్కడో శివారున, మెయిన్ రోడ్‌లోని యూనియన్ బ్యాంకు ఆవరణలో పట్టిన ఇన్నేసి తేనె పట్టులు అప్పుడప్పుడూ మాత్రమే ఇలా చూస్తుంటాం.

- ఫొటోగ్రాఫర్, కాకినాడ







రాజమహేంద్రవరం పుష్కరాలరేవు వద్ద 45 అడుగులకు చేరిన గోదావరి వరద.. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి సముద్రంలోకి వెళుతున్న వరద నీరు

పెరుగుతున్న గోదావరి వరద

74 వేల క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల

రాజమహేంద్రవరం సిటీ, జూలై 12 : ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు గోదావరి నదీ వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. ప్రతి ఏటా గోదావరికి జూలై, ఆగస్టు నెలల్లో వరదలు వస్తాయి. మహారాష్ట్రలో వర్షాలు కురవడంతో ప్రవాహం సాధారణ స్థాయికి మించి ప్రవహిస్తోంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి శుక్రవారం 74 వేల క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. పుష్కరాల రేవు వద్ద గోదావరి నీటిమట్టం 45 అడుగులకు చేరింది. ఈ నెలాఖరుకు గోదావరి వరద పోటెత్తే అవకాశం ఉంది.

ఆషాఢం.. గోరింటాకు



ఆలమూరు, జూలై 11: ఆషాఢ మాసం.. ఈ పేరు వినగానే గోరింటాకు గుర్తుకొస్తుంది..ఆషాఢానికి, గోరింటాకుకు ప్రత్యేక బంధం ఉంది. ఆషాఢ మాసంలో కొత్తగా పెళ్లైన యువతులు గోరింటాకు పెట్టుకునే సంప్రదాయం నేటికీ కొనసాగుతూనే ఉంది. వివిధ శుభ కార్యాలయాల్లో పాల్గొనే వారికి అరచేతులకు అలంకరణగా గోరింటాకు పెట్టుకోవడం తెలిసిందే. తొలకరి ఆరంభం ఆషాఢ మాసం కావడంతో గోరింటాకు చిగురిస్తుంది. లేత గోరింటాకు కోసి మెత్తగా రుబ్బి పెట్టుకుంటే బాగా పండుతుంది. పెళ్లికాని అమ్మాయిలకు ఎర్రగా పండితే మంచి మొగుడొస్తాడని పెద్దవాళ్లు ఆటపట్టిస్తుంటే ఆ యువతులు పొంగిపోతారు. ఈ గోరింటాకు ఎర్రగా పండి శరీరఛాయల నుంచి కళ్లకు ఇంపుగా కనిపిస్తాయి. ఆషాఢమాసంలో దొరికే గోరింటాకు లేలేతగా ఉండి శరీరంలో రసం త్వరగా ఇంకి చేతులు, కాళ్లు ఎర్రగా పండుతాయి.

ఎన్నో డిజైన్లలో అలంకరణ

గోరింటాకు పలు రకాలుగా తయారు చేస్తారు. ఈ ఆకును రోటిలో వేసి మెత్తగా రుబ్బుతారు. ఇందులో అనేక రకాల కలుపుతారు. ఇలా తయారైన గోరింటాకుతో చేతులకు చందమామచుక్కలు, నెలవంక, బంతి పువ్వు, వేళ్లచుట్టూ తొడుగులా పెడతారు. పాదాలకు పారాణి పెడతారు. ఈరకంగా గోరింటాకు పెట్టుకోవడం గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా ఉంటుంది. పట్టణాలలో మార్కెట్లో దొరికే గోరింటాకు కోన్‌లతో ఓ రకరకాల డిజైన్లు చేతులకు పాదాలకు పెట్టుకుంటారు.

ఔషధాల గోరింటాకు

గోరింటాకులో సౌందర్య సాధనంగానే కాక ఔషధ గుణాలు కూడా కలిగి ఉంటుంది. కాళ్లు చేతులు అధికంగా నీటిలో నానడం వల్ల పుండ్లు పడుతుంటాయి. నువ్వుల నూనెలో గోరింటాకు వేసి మరిగించి తలకు రాసుకుంటే తలనొప్పి, వెంట్రుకలు తెల్లబడడం తగ్గుతుంది. ఆయుర్వేదంలో గోరింటాకును చర్మరోగాలకు, కాలేయ రోగాలకు, నోటిపూత వంటి రోగాలకు వాడతారు. కీళ్ల నొప్పులు, గోరింటాకు నూనె పైపూతగా వాడితే మంచి గుణం కనబడుతుంది.



సత్యదేవుడి ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్

సత్యదేవుడి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి ప్రత్యేక పూజలు

అన్నవరం, జూలై 12: రత్నగిరివాసుడైన సత్యదేవుడి సన్నిధిలో శుక్రవారం రాత్రి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్ స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మెట్ల మార్గంలో స్వామివారి సన్నిధికి విచ్చేయడం విశేషం. ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీస్సులు అందజేయగా అధికారులు స్వామివారి ప్రసాదం అందజేశారు.



ఈవో రామచంద్రమోహన్‌కు విరాళం అందజేస్తున్న దాత

సత్యదేవా నిత్యాన్నదాన పథకానికి రూ.3 లక్షల విరాళం

అన్నవరం, జూలై 12: అన్నవరం దేవస్థానంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సత్యదేవా నిత్యన్నదాన పథకానికి శుక్రవారం విజయనగరానికు చెందిన అనుమలశెట్టి సాయి, సరస్వతీ దంపతులు రూ.3 లక్షలు విరాళంగా సమర్పించారు. ఈ మొత్తాన్ని దాత ఆలయ ఈవో రామచంద్రమోహన్‌కు అందజేయగా దాతను ఆయన అభినందించి వారికి స్వామివారి ప్రసాదం, ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పీఆర్వో కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి నాటిక పోటీలు



'కాశీ వాసీ రావయ్యా' నాటిక ప్రదర్శిస్తున్న దృశ్యం

పోర్టుసిటీ (కాకినాడ), జూలై 12 : అల్లూరి సీతారామరాజు నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 24వ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వానపు నాటిక పోటీలు కొనసాగుతున్నాయి. రెండో రోజు శుక్రవారం స్థానిక సూర్యకళా మందిరంలో నిర్వహించిన నాటిక ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళా రంగంలో నిష్ణాతులైన వాడ్రేవు సుందర్రావు, లంక రుద్రమూర్తి, తాడి సుబ్బారెడ్డిలకు పురస్కారాలు అందజేశారు. రెండో రోజు కార్యక్రమాల్ని సాహితీ స్రవంతి నగర అధ్యక్షుడు మార్ని జానకిరామ్‌చౌదరి ప్రారంభించగా, గోపాల్ అర్ సూరాబత్తుల జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు.

అలరించిన నాటిక ప్రదర్శనలు..

ఈ సందర్భంగా ప్రథమ ప్రదర్శనగా విశాఖపట్నానికి చెందిన కళాభినయి సంస్థ ఆధ్వర్యంలో 'కాశీ వాసీ రావయ్యా' నాటిక ప్రదర్శన జరిగింది. ఈ నాటికకు పీటీ మాధవ్ రచన చేయగా, కవిప్రసాద్ దర్శకత్వం వహించారు. ద్వితీయ ప్రదర్శనగా ఎన్‌టీఆర్ జిల్లా వెలగలేరుకు చెందిన వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో 'రాతి' నాటిక ప్రదర్శించారు. ఈ నాటికకు పోలుదాసు శ్రీనివాసరావు దర్శకత్వం వహించారు. తృతీయ కట్రపాడు ఉషోదయ కళానికేతన్ తరఫున 'విముక్తి' నాటిక ప్రదర్శించారు. ఈ నాటికకు చెరుకూరి సాంబశివరావు రచన, దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో కళాపరిషత్ గౌరవాధ్యక్షుడు కర్రి భామిరెడ్డి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్రి అచ్యుతరామిరెడ్డి, పంపన దయానందబాబు, ఉపాధ్యక్షులు ఎస్‌వీపీఎస్ఎన్ మూర్తితో పాటు బుర్రా పద్మనాభం, పి శివప్రసాద్, పడాల రవి, నాగిరెడ్డి సతీష్, కె పుల్లారావు పాల్గొన్నారు.

ఏపీ ఆర్‌సెట్‌లో భానురేఖకు 2వ ర్యాంకు



రాయవరం, జూన్12: పీహెచ్‌డీ (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) ప్రవేశానికి నిర్వహించిన ఏపీఆర్‌సెట్‌లో రాయవరం సాయితేజా విద్యానికేతన్ అకడమిక్ డైరెక్టర్ తేతల భానురేఖ రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించారు. గత నెల జూన్ 3వ తేదిన తిరుపతి వేంకటేశ్వర యూనివర్సిటీ నిర్వహించిన ఆర్‌సెట్‌లో అర్హత పొందిన అభ్యర్థులకు రాజమహేంద్రవరంలో మౌఖిక పరీక్షలు నిర్వహించారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 10 వేల మంది పట్టభద్రులు పరీక్షకు హాజరుకాగా 146 మార్కులతో రాష్ట్ర స్థాయిలో తాను 2వ ర్యాంకు సాధించానన్నారు. హ్యూమన్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్ (హెచ్‌ఆర్‌ఎం)లో పీహెచ్‌డీ చేయాలనే లక్ష్యంతో తాను పరీక్షలకు హాజరైనట్టు భానురేఖ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన భానురేఖను కేవీఆర్ ఆసుపత్రి అధినేత డాక్టర్ తేతలి నవీన్‌రెడ్డి, పలువురు ప్రముఖులు అభినందించారు.

18న ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు

కాకినాడ రూరల్, జూలై 12: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంటర్ ఒకేషనల్ కోర్సు ద్వారా రెండో ఏడాది డిప్లమో కోర్సులలో మిగిలిన సీట్లకు ఈనెల 18న కాకినాడ ఏపీటీలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ ఎస్.జనార్దనరావు తెలిపారు. ఐవీసీ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈనెల 16వ తేదీ సాయంత్రం అయిదు గంటలలోపు సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తిగల విద్యార్థులు రిజిస్ట్రేషన్ ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాలని, ఇతర వివరాలకు 9291621549 నెంబర్లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

ఫోర్‌బై కెనాల్ వద్ద నీటిలో దిగిన

యువకుడి గల్లంతు



గల్లంతైన యువకుడు మురళీకృష్ణ (ఫైల్‌ఫొటో)

మోతుగూడెం, జూలై12:అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరుకు చెందిన వీరి మురళీకృష్ణ (24) శుక్రవారం సాయంత్రం లోయర్ సీలేరు ప్రాజెక్టు వద్ద ఫోర్‌బై పవర్ కెనాల్‌లో కాలు జారిపడి గల్లంతయ్యాడు. మోతుగూడెం ఎస్ఐ గోపాలరావు తెలిపిన వివరాలు ప్రకారం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరు నుంచి వీరి మురళీకృష్ణ తన స్నేహితులైన సాయిరాజ్, దుర్గా, లక్ష్మణ్, గౌతమ్‌లతో కలిసి మోతుగూడెం పర్యాటక ప్రాంతాలను చూడటానికి శుక్రవారం వచ్చారు. సాయంత్రం 5 గంటల సమయంలో ఫోర్ బై పవర్ కెనాల్ (పుష్ప బ్రిడ్జి) వద్ద వీరి మురళీకృష్ణ కాలుజారి పడి గల్లంతయ్యాడు. రాత్రి వరకు గల్లంతైన మురళీకృష్ణ ఆచూకీ లభించలేదు. ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సామర్లకోటలో ప్రమాదానికి గురైన కారు

బ్రిడ్జిపై కారు బీభత్సం

వ్యక్తికి గాయాలు.. సామర్లకోటలో ఘటన

సామర్లకోట, జూలై 12: సామర్లకోట ఓవర్ బ్రిడ్జి దిగువన అవుట్ పోస్టు పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో వేగంగా వెళుతున్న కారు శుక్రవారం బీభత్సం సృష్టించింది. ఎదురుగా వస్తున్న మోటార్‌సైకిల్‌ను ఢీకొని ఆ తర్వాత బ్రిడ్జి ఫుట్‌పాత్ మార్గాన్ని ఢీకొని రక్షణ గోడపైకి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో మోటార్ సైకిల్‌పై వెళుతున్న హుస్సేన్‌పురంనకు చెందిన కట్టా నూకరాజును కారు వెనుక నుంచి ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తి హుస్సేన్‌పురంలో ఆయిల్ కర్మాగారంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తుంటాడని పోలీసులు తెలిపారు. బాధితుడిని హుస్సేన్‌పురం టీడీపీ నాయకులు చల్లా బుజ్జి తదితరులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఉన్నత చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారును నడుపుతున్న డ్రైవర్‌కు అంతంత మాత్రంగానే డ్రైవింగ్ రావడం, అనుభవం లేకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సామర్లకోట పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

డిక్కీలో పెట్టిన రూ.5.20 లక్షలు మాయం

దొమ్మేరులో బండి డిక్కీలో నుంచి కొట్టేసిన వైనం.. బాధితుడి సమాచారంతో విచారణ చేపట్టిన పోలీసులు

కొవ్వూరు, జూలై 12: బైక్ డిక్కీలో పెట్టిన రూ.5.20 లక్షల నగదును దుండగులు అపహరించినట్టు బాధితుడు వాపోయాడు. అనపర్తి మండలం మహేంద్రవాడకు చెందిన కర్రి సూర్యనారాయణరెడ్డి శుక్రవారం చాగల్లులో స్థలం విక్రయించడానికి వచ్చాడు. స్థలం కొనుగోలు చేస్తున్న వ్యక్తి అడ్వాన్సుగా రూ.5 లక్షలు ఇచ్చాడు. సొమ్ము తీసుకుని ఇంటికి బయలుదేరాడు. దొమ్మేరు గ్రామశివారు చౌదరి హోటల్ వద్ద మధ్యాహ్నం 3 గంటల సమయంలో భోజనానికి ఆగాడు. భోజనం చేసి అక్కడే కొంతసేపు కూర్చుని అడ్వాన్సుగా ఇచ్చిన సొమ్ము లెక్క చూసుకున్నాడు. అరగంట తరువాత అడ్వాన్సు సొమ్ము రూ.5 లక్షలు, తన వద్ద ఉన్న రూ.20 వేల నగదును బ్యాగ్‌లో పెట్టి మోటారుసైకిల్ డిక్కీలో పెట్టుకుని మళ్లీ ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యలో దొమ్మేరులోని టీ టైమ్ వద్ద ఆగాడు. టీ తాగి వచ్చి డిక్కీలో ఉంచిన సొమ్ము చూసుకుంటే డబ్బు బ్యాగ్ కనిపించకపోవడంతో బాధితుడు పట్టణ పోలీసులను ఆశ్రయించాడు. సమాచారం తెలుసుకున్న సీఐ వి.జగదీశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకుని సూర్యనారాయణరెడ్డి భోజనం చేసిన హోటల్, టీ తాగిన టీ టైమ్‌తోపాటు మెయిన్‌రోడ్‌లోని దుకాణ యజమానులను, స్థానికులను విచారణ చేశారు. గుర్తుతెలియని యువకుడు చొక్కాలో ఏదో దాచుకుని వెళ్తున్నట్టు చూశామని స్థానికులు పోలీసులకు చెప్పినట్టు సమాచారం.

వచ్చే నెల 25న జాంపేట అర్బన్ బ్యాంక్ ఎన్నికలు

రాజమహేంద్రవరం, జూలై 12(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లాలో అర్బన్ బ్యాంక్‌ల ఎన్నికల సందడి మొదలైంది. ఇప్పటికే ఆర్యాపురం కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ నడుస్తోంది. ఈనెల 20న పోలింగ్ జరగనుంది. మరోపక్క రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న జాంపేట కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆగస్టు 25న ఎన్నికలు జరుగుతాయి. ఆగస్టు 16న నామినేషన్లు స్వీకరిస్తారు. 17న వాటిని పరిశీలించి 18న ఉపసంహరణ ముగిసిన వెంటనే పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రశాంతి ఈ నెల 8న నోటిఫికేషన్ జారీచేశారు. ఎన్నికల అధికారిగా రాజమండ్రి డివిజనల్ సహకార అధికారి ఎం.జగన్నాథరెడ్డిని నియమించారు. జాంపేట అర్బన్ బ్యాంక్‌కు 10 బ్రాంచిలు ఉన్నాయి. జాంపేట ప్రధాన బ్రాంచికాగా, మోరంపూడి, ధవళేశ్వరం, సీతంపేట, అనపర్తి, పెద్దాపురం, కాకినాడ, గోకవరం, ఏలూరు, కొవ్వూరుల లో బ్రాంచిలు ఉన్నాయి. దీని పాలకవర్గం కోసం 12 మంది డైరెక్టర్లను ఎన్నుకోవలసి ఉంది. ఈ బ్యాంక్ పరిధిలో మొత్తం 30,815 మంది ఓటర్లు ఉన్నారు.

క్వారీమార్కెట్ రైతుబజార్‌లో ఆనబకాయల రాశులు

ఒక్కో కాయ రూ.17కు విక్రయం



క్వారీ మార్కెట్‌లో విక్రయిస్తున్న ఆనబకాయలు

రాజమహేంద్రవరంఅర్బన్, జూలై12 : ఆనబకాయలు శుక్రవారం మార్కెట్లను ముంచెత్తాయి. దిగుబడికి వాతావరణం పూర్తిగా అనుకూలించడంతో రైతులు భారీఎత్తున ఆనబకాయలను మార్కెట్లకు తీసుకొస్తున్నారు. రాజమహేంద్రవరం క్వారీమార్కెట్ రైతు బజార్‌కు శుక్రవారం సీతానగరం ప్రాంతానికి చెందిన రైతు కూనవరం శ్రీను తన పొలంలో సాగు చేసిన ఆనబకాయలను విక్రయానికి తీసుకొచ్చాడు. భారీగా రాశి పోసి విక్రయాలు సాగించాడు. రైతుబజార్ అధికారులు రైతుకు గిట్టుబాటు ధర కల్పించడానికి ఒక్కో ఆనబకాయకు రూ.17 ధర పెట్టారు. పొలంలో మరిన్ని ఆనబకాయలు కోతకు సిద్ధంగా ఉన్నాయని రైతు శ్రీను తెలిపాడు. ఇలా ఒక్కసారిగా ఇబ్బడిముబ్బడిగా వచ్చే కూరగాయల విషయంలో మార్కెటింగ్‌శాఖ అధికారులు దృష్టి సారించి సర్‌ప్లస్‌గా ఉన్న సరుకును రైతుల నుంచి సేకరించి ఇతర రైతుబజార్లకు సర్దుబాటు చేయగలిగితే అటు రైతుకు, ఇటు వినియోగదారునికి మేలు కలుగుతుందనే భావన వ్యక్తమవుతోంది.

ఎవరీ 'అగంతకులు'

- ఇసుక ర్యాంపుల్లో కొన్నిచోట్ల ఇప్పటికీ దందాలే
- 3 యూనిట్ల లారీకి రూ.1300, 5 యూనిట్లు రూ.2600
- ఇవి ఇసుక ధరలు కాదు.. ప్రజాప్రతినిధుల పేరుతో వసూళ్లు
- చోద్యం చూస్తున్న సూపర్ వైజర్లు, అధికారులు



గోపాలపురం రీచ్ నుంచి ఇసుక తరలిస్తున్న 7 లారీలను పెరవలి సమీపంలో గురువారం పట్టుకున్న పోలీసులు

రాజమహేంద్రవరంసిటీ/రూరల్, జూలై12: రాష్ట్ర ప్రభుత్వం నూతన ఉచిత ఇసుక పాలసీని తెచ్చినప్పటికీ ఇప్పటికీ ఇంకా ఇసుక దందాలు కొనసాగుతున్నాయి. సీఎం చంద్రబాబు చాలా ప్రతిష్టాత్మకంగా ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా లాభాపేక్షలేకుండా ఇసుక సరఫరా అత్యంత పారదర్శకంగా జరగాలని వారు ఆకాంక్షించారు. ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోంది. ఇసుక ర్యాంప్‌లకు సంబంధం లేని వ్యక్తులు ర్యాంప్‌లలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇదంతా సంబంధిత అధికారులు, సూపర్‌వైజర్ల సమక్షంలోనే జరుగుతుండడం ఆశ్చర్యకరంగా మారింది. కొంతమంది ఇసుక ర్యాంప్‌లకు సంబంధంలేని వ్యక్తులు జిల్లాలోని మనుగడలో ఉన్న అన్ని ఇసుక ర్యాంప్‌లను అనధికారికంగా పంచేసుకున్నారు. ర్యాంప్ వారీగా టన్నేజీని బట్టి వారికి చెల్లించాల్సిన డబ్బులను వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. ముఖ్యంగా కడియపులంక బుర్రిలంక, ధవళేశ్వరం, గాయత్రి, కోటిలింగాలు, కాతేరు, వెంకటనగరం ఇసుక ర్యాంప్‌లలో 3 యూనిట్ల లారీకి అదనంగా రూ.1300, 5, 6 యూనిట్ల లారీలకు రూ.2600 చొప్పున డబ్బులు కొంతమంది వ్యక్తులు వసూలు చేయడం విమర్శలకు తావిస్తోంది. ఇసుక కోసం వచ్చే వినియోగదారులు ర్యాంప్‌ల వద్దకు వచ్చి టన్ను రూ.420కు కొనుగోలు చేసుకుని కిరాయితో కలిపి ఇంటికి చేర కింద వారు వేసుకున్న అంచనాలకు అక్కడ అదనంగా ప్రజాప్రతినిధుల పేరుతో అదనపు వసూళ్ల చేస్తున్న తీరుకు సగటు వినియోగదారులు అవాక్కవుతున్నారు. వాస్తవానికి ర్యాంప్‌లలో ఇసుక టన్నుకు రూ.420 చొప్పున పది టన్నులకు రూ.4200, ఇరవై టన్నులకు రూ.8400 చొప్పున ఆన్‌లైన్ లింక్ ద్వారా వినియోగదారులు చెల్లింపులు చేస్తున్నారు. దీనికి అదనంగా కొంతమంది లారీ డ్రైవర్లు వినియోగదారుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. వాస్తవానికి ఇసుక కావాలంటే వినియోగదారుడు లారీ డ్రైవర్, ఓనర్లను సంప్రదిస్తారు. ఇప్పుడు ఇంటిప్లాన్‌లు, ఆధార్ కార్డులను ఇసుక కావాల్సిన వారి వద్ద నుంచి తీసుకుంటున్న డ్రైవర్లు ఇసుక, రవాణాకు కలిసి వినియోగదారుల నుంచి డబ్బులు తీసుకుని ర్యాంప్‌లకు వచ్చి అక్కడ ఆన్‌లైన్ పేమెంట్స్ చేసి ఇసుక వినియోగదాలకు చేరుస్తున్నారు. నేరుగా చెల్లించిన ఇసుక పట్టుకెళ్లేందుకు వచ్చేవారు తక్కువ. ఈనేపథ్యంలో ఆన్‌లైన్ పేమెంట్ కాకుండా కొంతమంది ర్యాంపులో అదనంగా 20 టన్నులకు రూ.2600 వసూలు చేస్తుండడంతో లారీ డ్రైవర్లు చిక్కుల్లో పడుతున్నారు. అదనంగా వసూలు చేసిన భారం వినియోగదారుడుపై వేస్తే వాళ్లు ఒప్పుకోవడంలేదు. ర్యాంపులోనే ఈ సొమ్ములు కట్టాల్సి వస్తోందని చెబుతున్నా వినియోగదారులు వినడం లేదని డ్రైవర్లు వాపోతున్నారు. ఇలా ఇసుక ర్యాంప్‌లలో కొందరు ప్రజాప్రతినిధుల మనుషులం అంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతుండడం విమర్శలకు దారితీస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు ఇసుకను అందిస్తుంటే కొంత మంది ఇలా అక్రమ వసూళ్లకు దిగడంపై పలువురు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. ఇసుక ర్యాంప్‌లలో సూపర్‌వైజర్లుగాను, ఇతర బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులు సైతం ఈ అదనపు వసూళ్లను అడ్డుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఉచిత ఇసుక ఉద్దేశానికి తూట్లు పొడిచే ఇలాంటి చర్యలపై దృష్టిపెట్టాలని పలువురు కోరుతున్నారు. అలాగే కొన్ని రీచ్‌ల నుంచి బిల్లులు లేకుండా ఇసుక తరలిపోతోందనే ఆరోపణలు వినవస్తున్నాయి. రెండు రోజుల కిందట పెరవలి సమీపంలో ఏడు లారీల్లో 150 టన్నుల ఇసుక తరలిస్తుండగా అధికారులు, పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇటువంటి వాటిపై దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

FINANCE

రిటైర్డ్ పెన్షనర్స్ బుక్‌లుపైన, Govt. ఉద్యోగస్తులకు పేస్లిప్‌పైన సులభవాయిదా పద్ధతిలో ఫైనాన్స్ మరియు అన్ని తరగతుల వారికి డాక్యుమెంట్స్‌పైన తనఖా Pvt ఫైనాన్స్ 10లక్షలు లోపు ఇవ్వబడును. సిబిల్ చూడబడదు సెల్: 9666547338

AJD :186717

రియల్ ఎస్టేట్

మన "ఏలేశ్వరం"లో DTCP అప్రూవల్‌తో గజం కేవలం 7499/- మాత్రమే. అన్నీ వసతులతో ఇల్లు, షాపులు, స్కూల్స్ కట్టుకొనుటకు కమర్షియల్ ప్లాట్స్ 100% లోన్స్ కలవు. సం.ప్ర. సెల్: 99599 12500

AJR-193562

4 Lines CLASSIFIED Rs.230/- Only

రాజమండ్రి	శ్యామల
రాజమండ్రి	సూర్యప్యాలెస్
రాజమండ్రి	ఊర్వశి
కాకినాడ	ఆనంద్ సినిమాస్
కాకినాడ	దేవి సినిమాస్
కాకినాడ	తిరుమల
కాకినాడ	శ్రీ ప్రియ
కాకినాడ	PVR INOX
కాకినాడ	సత్యగౌరి
అమలాపురం	VL రమ
మండపేట	విజయమహల్
పిఠాపురం	సత్య, పూర్ణ
జగ్గంపేట	JVR Screen
జగ్గంపేట	నాగేశ్వర
రావులపాలెం	వెంకటేశ్వర
పెద్దాపురం	వీరభద్ర
రాటిపాక	శ్రీనివాస
మలికిపురం	శంకర
యానాం	పద్మ పి.ప్యాలెస్
సామర్లకోట	విఘ్నేశ్వర
రామచంద్రాపురం	సూర్యసినిమ్యాక్స్
రాజోలు	4షోస్ సినిమాస్
ఏలేశ్వరం	జయశ్రీ
రాయవరం	రాయల్ టాకీస్
కొత్తపేట	సత్యచంద్ర
నామవరం	వి.యస్. మహల్
ధవళేశ్వరం	మురళీకృష్ణ
ముమ్మిడివరం	వెంకటేశ్వర
లక్ష్మవరం	వేణుగోపాలకాంప్లెక్స్
ద్రాక్షారామం	సూర్య సినిమ్యాక్స్
కడియం	వెంకట సూర్య
గోకవరం	శ్రీనివాస
అనపర్తి	సత్యగౌరి
రాజానగరం	ఫార్చ్యున్ 4 షోస్ సినిమాస్
కత్తిపూడి	సత్యనారాయణ
సీతానగరం	గీతా సినిమాస్
గొల్లప్రోలు	గోవిందమహల్
అన్నవరం	NVR మల్టీ ప్లెక్స్
గొల్లమామిడాడ	శ్రీనివాస
అంగర	వెంకటమాణిక్యాంబ
తిర్లంపూడి	సూర్యరమ కాంప్లెక్స్
ఉప్పాడ	శ్రీనివాస
రంపచోడవరం	లలిత
కోరుకొండ	రామకృష్ణ
కాకరపల్లి	శ్రీలక్ష్మి
వేలంగి	శ్రీనివాస
చింతూరు	ఓమ్ నవయుగ
రావులపూడి	మహాలక్ష్మి
వాకలపూడి	సూర్య సినిమ్యాక్స్
జి.కొత్తపల్లి	గోపీకృష్ణ సినిమ్యాక్స్
రాజవోలు	పరమేశ్వర

కమల్‌హాసన్, శంకర్ కాంబినేషన్‌లో మరొక సంచలన చిత్రం



వనదుర్గ ఆలయంలో చండీహోమం

అన్నవరం, జూలై 12: రత్నగిరి క్షేత్రరక్షకిగా పూజలందుకుంటన్న వనదుర్గ ఆలయంలో శుక్రవారం చండీహోమం ఘనంగా జరిగింది. ఉదయం 9గంటలకు పండితులు గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం అమ్మవారికి చండీ,సప్తసతి పారాయణలు, మూలమంత్రజపములు పఠించారు. 11గంటలకు పవిత్ర హోమగుండంలో సుగంధద్రవ్యాలు అర్పించి పూర్ణాహుతి గావించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కరప, జూలై 12: కరప సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్టు విద్యుత్‌శాఖ కాకినాడ డివిజన్ డీఈ జి.ప్రసాద్ తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని 11, 33 కేవీ విద్యుత్‌లైన్లు దెబ్బతిన్నాయని, విద్యుత్ స్తంభాలను మార్చి, తీగలను సరిచేయనున్న దృష్ట్యా ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. కరప, పేపకాయలపాలెం, కొరుపల్లి, జడ్.బావారం, గొడ్డటిపాలెం, అరట్లకట్ట, వలసపాకల, వేములవాడ, వాకాడ, పెదకొత్తూరు, చినకొత్తూరు, పెనుగుదురు గ్రామాలకు విద్యుత్ సరఫరాకు విఘాతం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

తాళ్లరేవు: చొల్లంగి సబ్ స్టేషన్‌లో 33కెవిలైను మరమ్మతుల నిమిత్తం చొల్లంగి సబ్ స్టేషన్ పరిధిలో కోరంగ, పెద,చినబొడ్డు వెంకటాయపాలెం, చొల్లంగి, చొల్లంగిపేట, జి.వేమవరం, కొత్తూరు, రామన్నపాలెం, పటవల, శాంతమూల గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని డీఈ జి.ప్రసాద్ పేర్కొన్నారు.

ఏలేశ్వరం: ఏలేశ్వరం సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం నగరపంచాయితీ పరిధిలో వైఆర్సీ, తోటవీధి, శివాలయం, షిర్డీ నగర్, మార్కెట్ రోడ్డు... మండలంలో భద్రవరం, లింగంపర్తి, సి.రాయవరం, తూర్పులక్ష్మీపురం, జె.అన్నవరం, కిమ్మూరు, రమణయ్యపేట తోపాటు పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఎఈ కె.రత్నాలరావు పేర్కొన్నారు.

జగ్గంపేట: జగ్గంపేట, కాట్రావులపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి 10గంటల వరకు జగ్గంపేట, కాట్రావులపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ సరఫరా నిలుపుదలచేస్తున్నట్లు ఏఈ రత్నాలరావు పేర్కొన్నారు.

కిర్లంపూడి: కృష్ణవరం సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు కృష్ణవరం, సోమవరం, బూరుగుపూడి, సోమరాయణంపేట, పాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు.

సామర్లకోటలో అప్రకటిత విద్యుత్ కోత

సామర్లకోట, జూలై 12: సామర్లకోట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం 3 గంటల వరకూ అప్రకటిత విద్యుత్ కోతతో వినియోగదారులు తీవ్ర ఇక్కట్లుకు గురయ్యారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లోనే అంతరాయం ఏర్పడుతుందని అధికారులు ప్రకటించారు. అయితే అందుకు భిన్నంగా 10 గంటల పైనే విద్యుత్ కోతను అమలుచేయడంతో వినియోగదారులు అవస్థలు పడ్డారు.

'రామాలయ అభివృద్ధికి తోడ్పడాలి'

ప్రత్తిపాడు, జూలై 12: ప్రత్తిపాడులోని నరేంద్రగిరి కొండపై శ్రీమద్ రామాయణ పీఠం ఆధ్వర్యంలో రూ.4కోట్ల వ్యయంతో నిర్మించి తలపెట్టిన రామాలయ అభివృద్ధికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా తోడ్పాటునందించాలని ఆలయ కమిటీ కోరింది. నూతన ఆలయ కమిటీ నాయకులు తేజోమూర్తుల సుబ్రహ్మణ్యం, గోగుల వెంకటేశ్వరరావు, నరేంద్రగిరి స్థల దాత చలంకూరి భాను, రామాయణం పీఠం అధ్యక్షుడు రెడ్నం రాజా శుక్రవారం ఎమ్మెల్యేను కలిశారు. నరేంద్రగిరి కొండను మరింత అభివృద్ధి చేసేందుకు నిర్ణయించినట్టు కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఆమె స్పందిస్తూ త్వరలో నరేంద్రగిరిని సందర్శిస్తామని క్షేత్ర అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కమిటీ సభ్యులు వెలుగూరి హరేరాం, విశ్రాంత ఎస్ఐ రాజారావు, పత్రిరమణ ఉన్నారు.

'భోజనాన్ని విద్యార్థులందరూ స్వీకరించాలి'

సామర్లకోట, జూలై 12: ప్రభుత్వం పాఠశాలల్లో అందిస్తున్న పీఎం మహాపోషణ్ మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులందరూ స్వీకరించాలని ఎంఈవో పి.పుల్లయ్య పేర్కొన్నారు. పట్టణ పరిధి కరపచెరువు ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంఈవో తనిఖీ చేసి విద్యార్థులు భోజనం స్వీకరించే తీరును పరిశీలించారు. పోషకాలతో కూడిన ఎండీఎంను ప్రతీ విద్యార్థి తీసుకునేలా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలన్నారు. చిక్కీలు, గుడ్డు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల మౌలిక సదుపాయాల్లో భాగంగా టాయ్‌లెట్స్, కిచెన్ షెడ్ నిర్మాణాలను పరిశీలించారు. ఎంఈవో వెంట ప్రధానోపాధ్యాయురాలు మనోజ, దేవి తదితరులు పాల్గొన్నారు.

తూరంగిని కార్పొరేషన్‌లో విలీనం చేయాలి

కాకినాడ రూరల్, జూలై 12: కాకినాడ నగరపాలక సంస్థ పరిధిని ఆనుకుని ఉన్న తూరంగి గ్రామం గత13ఏళ్లుగా పంచాయతీరాజ్ నుంచి వేరుచేయబడి స్థానిక పాలన లేకుండా, కార్పొరేషన్ పౌరసౌకర్యాలు లేకుండా తాగునీరు, రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, వీధిదీపాలు, పార్కులు, పాఠశాలలు ప్రగతికి కరువయ్యాయి. హైకోర్టులో ఉన్న స్టేకారణంగా తూరంగి కార్పొరేషన్‌లో విలీనం విషయం మరుగున పడిందని తూరంగి పౌరసంఘం పేర్కొంది. గ్రామంలో ప్రజల 10 ప్రధాన సమస్యలను తెలియజేస్తూ, తూరంగిని కార్పొరేషన్‌లో విలీనం చేయాలని స్థానిక పౌరుల కుటుంబాల నుంచి సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు అందిస్తున్నట్టు కాకినాడ అర్బన్ గ్రామాల విలీన సాధనసమితి తెలిపింది.

'మహిళలపై వేధింపుల నిరోధానికి కొత్త చట్టాలు'

కొత్తపల్లి, జూలై 12: మహిళలపై వేదింపుల నిరోధానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జూలై నెల నుంచి కొత్తచట్టాలను అమలులోకి తీసుకొచ్చాయని సీడీపీవో దుర్గాదేవి తెలిపారు. వాకతిప్పలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలికలు, మహిళలకు కొత్త చట్టాలపై అవగాహన నిర్వహించారు. ఉపాధి పనుల్లోకి వెళ్లిన మహిళ పట్ల అక్కడ కూలీలు అసభ్యకరంగా మాట్లాడినా, తాకినా కఠిన చర్యలు తీసుకుంటారని సీడీపీవో తెలిపారు. పీహెచ్‌సీ డాక్టర్ చోడిశెట్టి సుష్మ, వాకతిప్ప ఎంపీటీసీ దాకే నాగమహేశ్వరి రాజకుమారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అనంతలక్ష్మి సారమ్మ, సుజాత పాల్గొన్నారు.

మహిళలకు ఉచితంగా మగ్గం వర్క్ శిక్షణ

ఏలేశ్వరం, జూలై 12: మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యమని మాజీ జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు అన్నారు. శుక్రవారం వినయ్‌సుంకర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని లింగంపర్తిలో మహిళలకు ఉచితంగా మగ్గం వర్క్ శిక్షణ ప్రారంభించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు సుంకర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో సుమారు 80మంది సంధక వీర గనిలక్ష్మీ ద్వారా శిక్షణ పొందుతున్నారన్నారు. మాజీ సొసైటీ అధ్యక్షుడు చిక్కాల లక్ష్మణరావు, తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట శ్రీధర్, టీడీపీ స్టేట్ సెల్ సెక్రటరీ నూకతాటి ఈశ్వరుడు, విజయ్ కుమార్, చిదంబరం పాల్గొన్నారు.

టి.రాయవరంలో మహిళా సదస్సు

ప్రత్తిపాడు, జూలై 12: మిషన్ శక్తిలో భాగంగా మండలంలోని టి.రాయవరం గ్రామంలో శుక్రవారం మహిళా సదస్సు నిర్వహించారు. మహిళలు, బాలల చట్టాలపై ప్రత్తిపాడు ఐసీడీఎస్ సీడీపీవో ఆర్‌వీఎస్ లక్ష్మి వివరించారు. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు జరిగే విధంగా గ్రామీణ మహిళల్లో అవగాహన పెంపొందించాలని కోరారు. సమావేశంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ పి. అరుణ, మహిళా పోలీస్ అనిత, ఏఎన్ఎం అనంతలక్ష్మి, అంగన్‌వాడీ సిబ్బంది పద్మావతి, వీరలక్ష్మి తదితరులు ఉన్నారు.

ముగ్గురికి షోకాజ్ నోటీసులు

గొల్లప్రోలు, జూలై 12: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన గొల్లప్రోలు నగరపంచాతీ అధికారులు, సిబ్బంది షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. గురువారం గొల్లప్రోలులో మున్సిపల్ ఆర్డీ నాగనరసింహరావు, పబ్లిక్‌హెల్త్ ఎస్ఈ పర్యటించి తాగునీటి సరఫరా పలుఅంశాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నగరపంచాయతీ ఏఈ ప్రభాకర్, 1,7వ వార్డు సచివాలయాల ఎమినిటీస్ సెక్రటరీలకు పబ్లిక్‌హెల్త్ ఎస్ఈ సుధాకర్ వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు ఇచ్చారు.

మూడోరోజు టీడీపీ ఆందోళన

గొల్లప్రోలు రూరల్, జూలై 12: గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలోని అపర్ణా సమేత నాగేశ్వరస్వామి ఆలయం వద్ద టీడీపీ నాయకులు నిర్వహిస్తున్న ఆందోళన మూడవరోజు శుక్రవారం కొనసాగింది. అపర్ణాదేవి ఆలయ నిర్వహణను ఏకపక్షంగా జనసేన నేతలకు అప్పగించడం, టీడీపీ వారికి భాగస్వామ్యం కల్పించకపోవడంపై వారు నిరసన తెలుపుతున్నారు. అపర్ణా ఆలయం వద్ద శిబిరంలో కూర్చొని ఆందోళన నిర్వహిస్తున్నారు. పొత్తు ధర్మాన్ని పాటించి టీడీపీ వారికి న్యాయం చేయాలని వారు కోరారు. టీడీపీ నేతలు విశ్వనాధుల సుబ్బురామకృష్ణ, చిట్టూరి సుబ్బారావు, గోకరకొండ నారాయణస్వామి, బండారు రామారావు, గారపాటి సుబ్రహ్మణ్యం తదితరులున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

శంఖవరం, జూలై 12: కత్తిపూడి 16వ నెంబరు జాతీయ రహదారిపై లారీ ఢీకొని గుర్తుతెలియని వ్యక్తికి గాయలవ్వగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. అన్నవరం ఎస్ఐ కిషోర్ వివరాల ప్రకారం.. ఈనెల 8న ఉదయం కత్తిపూడి ఎమ్ఆర్ ఎఫ్ షోరూం సమీపంలో రోడ్డుపై వెళ్తున్న వ్యక్తిని లారీ ఢీకొంది. తీవ్ర గాయాలవ్వగా అతడిని ప్రత్తిపాడు ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. సుమారు 65ఏళ్లు ఉంటాయని, మోచేతి నుంచి మణికట్టు వరకూ సిమెంట్ కట్టు కట్టి ఉందని, బంధువులు అన్నవరం పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

భీమేశ్వరాలయంలో విశేష పూజలు

సామర్లకోట, జూలై 12: కుమార షష్టి మహాపర్వదినం సందర్భంగా సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయంలో కుమార స్వామి ఉపాలయం వద్ద శుక్రవారం ఆలయ ఈవో బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో పండితులు సోమేశ్వరశర్మ, చెరుకూరి రాంబాబు, అంజిబాబు, వెంకన్న, శ్రీనివాసరావు, వినయ్‌లచే వేదమంత్రోచ్ఛారణల మధ్య కుమార స్వామికి అభిషేక పూజలు, పుష్పార్చన పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి ప్రసాదాలు స్వీకరించారు. అంతకు ముందు భీమేశ్వరస్వామికి, బాలాత్రిపుర సుందరి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.

దళితవాడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే బుచ్చిబాబు, ఎంపీ హరీష్ మాధుర్

తాళ్లరేవు, జూలై 12: దళితవాడల అభివృద్ధికి టీడీపీ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ పేర్కొన్నారు. తాళ్లరేవు మండల ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు మోర్త భైరవమూర్తి, జక్కల ప్రసాద్‌బాబుల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సన్మానసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీలు టీడీపీకి 60శాతం ఓట్లువేసి భారీ మెజార్టీతో గెలిపించారని, వారి రుణం ఏమిచ్చితీర్చుకున్నా తీరనిదన్నారు. ఎస్సీ గ్రామాల్లో సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎంపీ మాట్లాడుతూ తన తండ్రి బాలయోగి తలపెట్టిన అభివృద్ధిని పునరుద్ధరించి కోనసీమకు రైల్వేకూతను వినిపిస్తానన్నారు. పార్లమెంటు పరిధిలోని దళిత గ్రామాల్లో డ్రైనేజీలు, రోడ్లు, కమ్యూనిటీహాల్స్ తాగునీరు, వైద్యం వంటి సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, టేకుమూడి లక్ష్మణరావు, మందాల గంగసూర్యనారాయణ, ధూళిపూడి వెంకటరమణ, చెల్లి అశోక్‌కుమార్, వాడ్రేవు వీరబాబు, పొన్నమండ రామలక్ష్మి, పెమ్మాడి కృష్ణవేణి ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ, ఎమ్మెల్యే

విజయోత్సవ ర్యాలీ

తాళ్లరేవు మండల టీడీపీ ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బుచ్చిబాబు, ఎంపీ హరీష్‌మాధుర్‌కు శుక్రవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పోలేకుర్రు వైజంక్షన్ నుంచి ఎమ్మెల్యే, ఎంపీకి ఘన స్వాగతం పలికి గుర్రాల రథంపై ఊరేగించుకుంటూ బైక్ ర్యాలీని గుడ్డువానితూము సెంటరు వరకు నిర్వహించారు. అడుగడుగునా అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే, ఎంపీలు పూలమాలలతో నివాళులర్పించారు. దళితనేతలు దున్నా సుబ్రహ్మణ్యం, వెంటపల్లి చంద్రమౌళి, సబ్బతి శ్రీనివాస్, గుండుపల్లి శ్రీను, మేడపాటి దేవానందం, వడ్డి విజయకుమార్, బోయిడి వేణుగోపాల్, బీర మాలయ్య పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపిక

తొండంగి, జూలై 12: మండలం నుంచి ట్రిపుల్ ఐటీకి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్టు ఎంఈవోలు షేక్ బాబ్జి, సుబ్బిరెడ్డి తెలిపారు. పెరుమాళ్ళపురం ఉన్నత పాఠశాలకు చెందిన బి.శిరీష నూజివీడు ట్రిపుల్‌ఐటీకి, పైడికొండ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.కామేశ్వరి ఒంగోలు ట్రిపుల్‌ఐటీకి ఎంపికయ్యారని ఎంఈవోలు పేర్కొన్నారు.

జగ్గంపేట: జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు జ్యోతికాదేవి, అపూపరమ్య, డానీ సునంద్ ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు టీఎస్ రంగారావు ఓ ప్రకటనలో తెలిపారు.

రౌతులపూడి: ట్రిపుల్ ఐటీకి మూలగపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి ఐదుగురు విద్యార్థినులు ఎంపికయ్యారు. నూజీవీడుకు లగుడు పావనిశ్రీ, అంకంరెడ్డి మంజు సుప్రియ, శెట్టి లావణ్య, శ్రీకాకుళానికి వెందుర్తి మౌనిక, ఒంగోలు ఐటీకి పలకా ఆశాశ్రీ ఎంపికయ్యారు.

సామర్లకోట: మండలంలో జీ.మేడపాడుజెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి మద్ద యామినీ సత్య నీహారిక శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి, నందికం పావని ఒంగోలు ట్రిపుల్ ఐటీకి, పట్టణంలో బీటీఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల నుంచి అమృత వర్షిణీ ఒంగోలు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని ఎంఈవోలు వై.శివరామకృష్ణయ్య పి.పుల్లయ్య తెలిపారు.

తుని రూరల్: హంసవరం మోడల్ స్కూల్ విద్యార్థులు ఎ.యశశ్వి, బండారు శ్రావణి ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించడంతో ఉపాధ్యాయులు అభినందించారు.

అచ్చెన్నాయుడిని కలిసిన బాబీ



సర్పవరం జంక్షన్, జూలై 12: ఏపీ సచివాలయంలో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కింజరపు అచ్చెన్నాయుడిని కాకినాడ రూరల్ టీడీపీ కోఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్ (బాబీ) మర్యాదపూర్వకంగా కలుసుకుని పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. కూటమి రూరల్ అభ్యర్థి పంతం నానాజీ గెలుపు కోసం కేడర్‌ని సమన్వయం చేసుకుంటూ కృషి చేసిన బాబీని మంత్రి అభినందించారు.

15,16న ఇంటర్వ్యూలు

కాకినాడ సిటీ, జులై 12: ఈ నెల 15,16 తేదీల్లో వికాస కార్యాలయంలో ఏఐ కంపెనీలో వాయిస్(కస్టమర్ సర్వీస్ అడ్వయిజర్), నాన్ వాయిస్(డిజిటల్ చాట్ అసోసియేట్) ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఇంటర్, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన 30ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులన్నారు. వీరికి సంవత్సరానికి రూ.2.4లక్షల నుంచి రూ.3.5లక్షల వరకు జీతం, ఇన్సెంటివ్స్ ఆయా ఉద్యోగాల ఆధారంగాఉంటుందన్నారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైనవారు బెంగళూరులో పని చేయాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు పై తేదీల్లో ఉదయం 9 గంటలకు కాకినాడ కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయానికి సర్టిఫికెట్ల జెరాక్స్‌లతో హాజరుకావాలన్నారు. వివరాలకు సెల్ నెంబర్లు 7799376444, 7799376111ల్లో సంప్రదించాలని ఆయన కోరారు.

పంతం పద్మనాభం విగ్రహానికి నివాళి

పోర్టుసిటీ (కాకినాడ), జూలై 12: గొప్ప కళాభిమానిగా, దేవదాయశాఖమంత్రిగా ఆంధ్ర రాష్ట్రానికి పంతం పద్మనాభం ఎనలేని సేవలందించారని వక్తలు కొనియాడారు. దివంగత పంతం పద్మనాభం 25వ జయంతిని పురస్కరించుకుని కాకినాడ కల్పన సెంటర్‌లోని పద్మనాభం విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పంతం గాంధీమోహన్ శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. పంతం పద్మనాభం నాటక కళాపరిషత్ వ్యవస్థాపకుడు బుర్రా పద్మనాభం, వాసిరెడ్డి ఏసుదాసు, పెద్దాడ సుబ్బారాయుడు, ఆకుల వెంకటరమణ, పరిషత్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, బాజిబోయిన వెంకటేష్ నాయుడు, పైడా రామ్‌కుమార్, సతీష్‌రావు, నాదెళ్ల ప్రభుదాసు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు ప్రారంభం

గండేపల్లి, జూలై 12: వైసీపీ పాలనలో రోడ్లను గాలికొదిలేశారని టీడీపీ మండలాధ్యక్షుడు పోతుల మోహనరావు అన్నారు. గండేపల్లి నుంచి సింగరంపాలెం వెళ్లే రహదారి గోతులమయంగా అధ్వానంగా మారడంతో శుక్రవారం కార్యకర్తలతో కలిసి మరమ్మతులు ప్రారంభించారు. కంకరతో గోతులు పూడ్చారు. గ్రామ అధ్యక్షుడు వెలమాటి కాశీ, బొల్లంరెడ్డి రామకృష్ణ, వెంపాటి రాజు, పైలా వెంకన్న, తణుకు దుర్గారావు, కన్నబాబు, వెంపాటి సతీష్ ఉన్నారు.

స్టాప్ డయేరియాపై అవగాహన

తొండంగి, జూలై 12: తొండంగి మహిళా సమాఖ్య భవనంలో శుక్రవారం స్టాప్ డయేరియాపై మహిళా సంఘాలకు అవగాహన కల్పించారు. డయేరియా రావడానికి గల కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన ఉండాలన్నారు. ఏపీఎం సత్తిబాబు, సమాఖ్య సభ్యులు, తొండంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఉన్నారు.

వర్షం వస్తే ఇబ్బందే!

కొత్తపల్లి, జూలై 12: వర్షం పడిదంటే విష సర్పాలతో కంటిమీద కునుకులేకుండా జాగారం చేయాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు కొత్తపల్లి మండలంలో వాకతిప్ప దళితపేటవాసులు. కాలనీలో సుమారు 100 అడుగుల దారిని వైసీపీ ప్రజాప్రతినిధులు పూర్తిచేయ లేకపోవడంతో వర్షం వచ్చినప్పుడల్లా వీధుల్లోకి నీరు ప్రవేశించి బయటకు పోవడానికి వీలులేక చీకటి పడిదంటే వర్షం నీటిలో విషసర్పాలు సంచరిస్తూ ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు చర్యలు చేపడతారని కోరుతున్నారు.


వాకతిప్ప దళితపేటలో వర్షం నీటితో నిండిన దారి

అందుబాటులో నిత్యావసరాల ధరలు

విక్రయాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

కార్పొరేషన్(కాకినాడ)/కాకినాడ సిటీ, జూలై 12: భారంగా మారిన నిత్యావసర సరుకుల ధరలను సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అనారు. రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో రైతుబజార్లు, పెద్ద సంస్థాగత, రిటైల్ దుకాణాల వద్ద సరసమైన ధరలకే నాణ్యమైన సరుకులు విక్రయించే కార్యక్రమాన్ని కాకినాడ సిటీ పరిధిలోని గాంధీనగర్ రైతు బజార్‌లో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పౌరసరఫరాల శాఖాధికారులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకునే క్రమంలో తొలుత పింఛన్ల పెంపు, ఉచిత ఇసుక విధానంతోపాటు నేడు సామాన్యులకు భారంగా ఉన్న నిత్యావసర సరుకుల ధరలను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. గతంలో రూ.181 ఉన్న కందిపప్పు రూ.160కు, రూ.55.85 స్టీమ్డ్ బియ్యాన్ని రూ.49కి, రూ.52.40 ఉన్న సోనా బియ్యాన్ని రూ.48కి అందిస్తున్నామన్నారు. ఈ సరుకులు అన్ని రైతుబజార్లలోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లో ఉన్న డీమార్ట్, స్పెన్సర్, రిలయన్స్, విజేత ఇతర మార్టుల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో డీఎస్ఓ ఎంవీ ప్రసాద్, డీడీ అమృత్, సీహెచ్ ప్రసాదరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, రైతు బజార్ ఎస్టేట్ అధికారి వై.శివ ఉన్నారు.


కాకినాడలో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కందిపప్పు, బియ్యం విక్రయాలకు ప్రత్యేక కౌంటర్లు

పిఠాపురం, జూలై 12: ప్రజలకు నిత్యావసర వస్తువులను తక్కువ ధరల్లోకి తీసుకువచ్చే విధంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో పిఠాపురంలో ఎంపిక చేసిన కిరాణా దుకాణాల వద్ద కందిపప్పు, బియ్యం విక్రయాలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను ఆయన ప్రారంభించారు. ఈ కౌంటర్ల ద్వారా నాణ్యమైన బియ్యం కిలో రూ.48లు, కందిపప్పును రూ.160కు ప్రజలకు విక్రయిస్తారని శ్రీనివాసరావు తెలిపారు. ప్రజలకు కందిపప్పు, బియ్యం అందజేశారు. కార్యక్రమంలో పిఠాపురం తహశీల్దారు లక్ష్మి, ఆర్ఐ వెంకటేశ్వరరావు, చక్కా సుబ్రహ్మణ్యం, దత్తు, రవి, నాయకులు దేవరపల్లి చినబాబు, సూరవరపు సురేష్, పిల్లా శివశంకర్, మార్నీడి రంగబాబు, కోలా సాయి, ప్రభాకర్ పాల్గొన్నారు.

స్థలాలను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు


ఆక్రమణల తొలగింపును పర్యవేక్షిస్తున్న కమిషనర్

కాకినాడ కమిషనర్ వెంకటరావు


కార్పొరేషన్ (కాకినాడ), జూలై 12: కార్పొరేషన్ స్థలాలను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు హెచ్చరించారు. కాకినాడ జయేంద్రనగర్ ప్రాంతంలో కార్పొరేషన్ స్థలాన్ని ఆక్రమించి చేసిన నిర్మాణాన్ని టౌన్ ప్లానింగ్ సిబ్బంది శుక్రవారం తొలగించారు. కమిషనర్ పర్యవేక్షించారు. ఎంక్రోచ్‌మెంట్ చట్ట ప్రకారం కార్పొరేషన్ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేయడం నేరమన్నారు. అటువంటి వ్యక్తులు స్వచ్ఛందంగా నిర్మాణాలు తొలగించాలని, లేనిపక్షంలో ఎటువంటి నోటీసులు లేకుండా తొలగిస్తామని హెచ్చరించారు. దాని నష్టం కూడా యజమానులే భరించాలన్నారు. త్వరలోనే ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.కొన్ని ఖాళీస్థలాల్లో చెత్త, నిల్వ నీరు, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయాయని వాటిని తక్షణమే తొలగించాలని ఆయా స్థల యజమానులకు నోటీసులు ఇచ్చినట్లు కమిషనర్ వెంకటరావు తెలిపారు. ఆయన వెంట ఎంహెచ్‌వో డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లాజర్, ఆయా సచివాలయ కార్యదర్శులున్నారు. అలాగే కమిషనర్ కార్పొరేషన్ కార్యాలయంలో గ్రీవెన్స్ ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారంపై అన్ని విభాగాల అధికారులతో శుక్రవారం సమావేశమయ్యారు. ప్రతి సోమవారం వచ్చే ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రతి శుక్రవారం సమీక్షిస్తామన్నారు. అదనపు కమిషనర్ సీహెచ్.నాగనరసింహారావు, కార్యదర్శి ఎం.ఏసుబాబు, ఎస్ఈ వెంకటరావు, డీసీపీ హరిదాసు, ఏసీపీ నాగశాస్త్రులు, ఈఈ మాధవి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ సత్యనారాయణ ఉన్నారు.

కాకినాడ ఆర్ఎంసీలో ఎవ్వానా 3.0 సదస్సు

జీజీహెచ్(కాకినాడ), జూలై 12: వైద్య విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీసేందుకు కొంగొత్త ఆవిష్కరణలకు ప్రోత్సహించేందుకు ఎవ్వానా సదస్సు ఎంతగానో దోహదపడుతుందని ఆర్ఎంసీ వైస్‌ప్రిన్సిపాల్స్ డాక్టర్ దేవిమాధవి, డాక్టర్ విష్ణువర్ధన్ అన్నారు. కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల తృతీయ యాన్యువల్ అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కాన్ఫరెన్స్ ఎవ్వానా 3.0 సదస్సు శుక్రవారం ఆర్ఎంసీ వైద్యకళాశాల ఆడిటోరియంలో ఓల్డ్ స్టూడెంట్స్ రీసర్చ్ సొసైటీ ఆధ్వర్యంలో అండర్ గ్రాడ్యుయేట్స్ మెడికల్ కాన్ఫరెన్స్ ఎవ్వానా కోర్‌కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సందీప్‌వర్మ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైంది. 3రోజుల పాటు సదస్సులో పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, క్విజ్ కాంపిటేషన్స్, బేసిక్ మెడికల్ టెక్నిక్స్ సూచరింగ్ టెక్నిక్స్, సీపీఆర్‌లతోపాటు 23 విభాగాలకు చెందిన వాటిపై వర్క్‌షాపు నిర్వహిస్తామన్నారు. ఎవ్వానా కార్యక్రమం నిర్వహణకు డీఎంఈ డాక్టర్ నరసింహం, డాక్టర్ దేవిమాధవి ఎంతో సహకారం అందించారన్నారు. వైద్యవిద్యార్థులు వైద్య చికిత్సలు, ఆధునిక వైద్య పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలు, పరిశోధనలపై ప్రజెంటేషన్ చేశారు. ఏపీ, తెలంగాణాల నుంచి 400మంది వైద్య విద్యార్థులు హాజరయ్యారు. డాక్టర్ ఉమా మహేశ్వరరావు, డాక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ పాండు రంగ విఠల్, డాక్టర్ కల్యాణ్, డాక్టర్ శివకల్యాణి, కల్చరల్ సెక్రటరీ, డాక్టర్ శైలజ ముఖ్యఅతిథులుగా పాల్గొని వైద్యవిద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ మనోజ్, డాక్టర్ మహాలక్ష్మి పాల్గొన్నారు.

లభించని వృద్ధుడి ఆచూకీ

గొల్లప్రోలు రూరల్, జూలై 12: ఆర్ఆర్‌బీ చెరువులో పడి గల్లంతైన వృద్ధుడి ఆచూకీ శుక్రవారం లభ్యం కాలేదు. మండలంలోని ఏకే మల్లవరం గ్రామానికి చెందిన వృద్ధుడు తటవర్తి వేమన్నదొర పశువులు మేపేందుకు ఈనెల 7నసాయంత్రం మల్లవరంలోని ఆర్ఆర్‌బీ చెరువు వద్దకు వెళ్లి తిరిగి రాకపోవడంతో చెరువులో పడి గల్లంతయి ఉండవచ్చునని పోలీసులకు ఫిర్యాదు అందింది. 5 రోజులుగా అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాళ్లు, 2 రోజులుగా ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు గాలింపు చేపట్టినా ఫలితం లేకపోయింది. జనసేన పార్టీ పిఠాపురం ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, గొల్లప్రోలు తహశీల్దార్ ఉదయభాస్కర్‌లు చెరువు వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు.


ప్రత్తిపాడు: టి.రాయవరంలో వరినాట్లుకు సిద్ధం చేస్తున్న పొలం

ఖరీఫ్ పనులు ముమ్మరం

ప్రత్తిపాడు, జూలై 12: మండలంలో ఖరీఫ్ వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు. గత 3రోజులుగా అడపా దడపా కురుస్తున్న వర్షాలకు రైతులు వ్యవసాయ పనులు ఉధృతం చేశారు. ఇప్పటికే గ్రామాల్లో వరినారుమడుల పెంపకం చేపట్టగా మరికొన్ని గ్రామాల్లో నాట్లు వేసే పనులు ప్రారంభించారు. వర్షాలు కురువడంతో పనుల్లో తలమునకలయ్యారు.

సామర్లకోట: సామర్లకోట పరిసరాలలో ఖరీఫ్ వరి సాగు వ్యవసాయ పనులు జోరందుకున్నాయి. రైతులు వరి నాట్లు విధానానికి మొగ్గు చూపుతుండడంతో విత్తనాలు నారుమడులుగా వేసే పనులలో భాగంగా దుక్కు దున్ను, దమ్ము, వంటి పనులను ముమ్మరం చేసారు. కరపెండలం దుంప నారుమడులకు భారీ వర్షంతో నీటి తడులు లభించాయి.

పుష్కర కాలువ మరమ్మతులు

తుని రూరల్, జూలై 12: అస్తవ్యస్తంగా మారిన పుష్కర కాలువ మరమ్మతులు, పూడిక తీత పనులను మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, తుని ఎమ్మెల్యే దివ్య చొరవతో యుద్ధప్రాతిపదికన చేపట్టారు. దీంతో తునికి పుష్కర జలాలు చేరుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి'


శంఖవరం: విద్యార్థులతో మాట్లాడుతున్న రమణ

శంఖవరం, జూలై 12: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని రాష్ట్ర కేజీబీవిల డిప్యూటీ డైరెక్టర్ రమణ సూచించారు. శుక్రవారం శంఖవరంలో కేజీబీవి పాఠశాలను తనిఖీ చేసి తరగతిగదిలో విద్యాప్రమాణాలను పరిశీలించారు. మంచి ఫలితాలు సాధించేందుకు సూచనలు చేశారు. విద్యార్థుల అల్పాహారం, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. జీసీడీవో ఉమామహేశ్వరి ఉన్నారు.

తొండంగి: రాష్ట్ర కేజీబీవిల డిప్యూటీ డైరెక్టర్ రమణ శుక్రవారం వాకదారిపేట కేజీబీవీలో వివిధ విభాగాలను జీసీడీవో ఉమామహేశ్వరితో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులను పలు అంశాలపై ప్రశ్నించారు. పరిసరాల పరిశుభ్రత,మరుగుదొడ్లు డార్మెటరీ నిర్వహణ పరిశీలించారు. మధ్యాహ్న భోజనం రుచి చూసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ రాజేశ్వరి ఉన్నారు.

భవిత కేంద్రం ఆకస్మిక తనిఖీ


రికార్డులు పరిశీలిస్తున్న నరసింహం

పెద్దాపురం, జూలై 12: స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాలలో ఉన్న భవిత కేంద్రాన్ని రాష్ట్ర సహిత విద్య కన్సల్‌టెంట్ డాక్టర్ వై.నరసింహం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఏవిధంగా విద్యను అందిస్తున్నారు, ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాలపై ఆరాతీశారు. కార్యాలయ రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహిత విద్య సమన్వయకర్త చామంతి నాగేశ్వరరావు, ఎంఈవోలు ప్రభాకరశర్మ, చౌదరి, భవిత సిబ్బందిబి.దుర్గాప్రసాద్ రెడ్డి, ఆనందరావు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

పెద్దాపురం, జూలై 12: విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగిఉండాలని డీఎస్పీ కె.లతాకుమారి అన్నారు. మండలంలోని దివిలి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. అతివేగం ప్రాణాలకే ప్రమాదమని, వాహనాలు నడిపేటపుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. కళాశాల చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు, సీఐ రవికుమార్, ఎస్ఐ సురేష్, కళాశాల సిబ్బంది కె.పెదకాపు పాల్గొన్నారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన

జగ్గంపేట, జూలై 12: జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీకళాశాలలోని విద్యార్థులకు హెల్మెట్ వాడకంపై జగ్గంపేట ఇన్‌చార్జ్ ఎస్ఐ కె.బలరాం అవగాహన కల్పించారు. విద్యార్థులు వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పకుండా వాడాలని, రోడ్డు ప్రమాదాలు జరిగేటప్పుడు హెల్మెట్ ఉండడం వల్ల చాలా కేసుల్లో ప్రాణాలు కాపాడుకోవచ్చని ఆయన తెలిపారు.

బాల సంజీవిని కిట్లు పంపిణీ

కార్పొరేషన్ (కాకినాడ), జూలై 12: కాకినాడ 29వ డివిజన్‌లో కొండమ్మసందు రాగంపేట సెక్టార్‌లో 129వ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కూటమి నేతలు బీజేపీ కాకినాడ సౌత్ మండలాధ్యక్షుడు చెక్క రమేష్, టీడీపీ 29వ డివిజన్ ఇన్‌చార్జి అమలకంటి బలరాం, జనసేన 29వ డివిజన్ ఇన్‌చార్జి పోలిశెట్టి రామారావు, ఏఎన్ఎం విజయకుమారి, ఏడబ్ల్యుడబ్ల్యుపీ కనకదుర్గ గర్భిణులు 16మందికి బాలసంజీవిని కిట్లు పంపిణీ చేశారు.

'ఆదిత్య' ప్రొఫెసర్‌కు డాక్టరేట్

గండేపల్లి, జూలై 12: మండలంలోని సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న బిఎస్‌బి వైదేహి ఆంధ్ర యూనివర్సిటీ విశాఖపట్నం నుంచి డాక్టరేట్ పొందినట్టు ఆదిత్య వైస్ చైర్మన్ డాక్టర్ ఎస్.సతీష్‌రెడ్డి తెలిపారు. డాక్టర్ ఎం.మురళీకృష్ణకుమార్ నేతృత్వంలో వైదేహి సమర్పించిన డిజైన్, సింథసిస్ అండ్ డాకింగ్ స్టడీస్ ఆఫ్ గైసినామిడో అనలాగ్స్ ఏస్ పొటెంట్ అండ్ సెలక్టివ్ ఏంటి టిబి ఏజెంట్స్ అనే అంశంపై డాక్టరేట్ లభించింది. ఆమెను ఆదిత్య చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కె.రవిశంకర్ అభినందించారు.

తునిలో దొంగలు హల్‌చల్

తుని రూరల్, జూలై 12: వరుస దొంగతనాలతో దుండగులు తుని పట్టణ వాసులను బెంబేలెత్తిస్తున్నారు. 4 రోజుల క్రితమే కంకిపాటి వారి గరువు వీధిలో తాళాలు వేసిన ఇంటిలోకి చొరబడి రూ.20లక్షలు విలువ చేసే ఆభరణాలు దొంగిలించిన విషయం మరువకముందే మసీదు సెంటర్ సమీపంలో దుండగులు షాపులు షెట్టర్ లేపే ప్రయత్నాలు చేసిన సీసీ కెమెరా దృశ్యాలు కలకలం రేపాయి. పోలీసులు దొంగలను అదుపులోకి తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గండేపల్లిలో 'పొలంబడి'

గండేపల్లి, జూలై 12: స్థానిక రైతు సేవా కేంద్రంలో శుక్రవారం పొలంబడి గ్రామసభను మండల వ్యవసాయాధికారి సద్గురుమూర్తి నిర్వహించారు. క్లస్టర్‌హెడ్ బొల్లంరెడ్డి రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందులు మితంగా వాడుతూ ఆరోగ్యకరమైన పంట పండించాలని సూచించారు. కార్యక్రమంలో కాశీ విశ్వనాధం, వెంపాటి రాజు, పైల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

